క్లుప్తంగా

రేపు హనుమాన్ దీక్షలు ప్రారంభం

ఆసిఫాబాద్అర్బన్: ఏప్రిల్ 12వ తేదీన హనుమాన్ జయంతి పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో ఏకాదశ (11 రోజుల) దీక్షలు ప్రారంభించనున్నట్లు ఆలయ అర్చకులు ఒజ్జల శిరీష్‌శర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాలధారణ చేసే భక్తులు ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయానికి చేరుకోవాలని పేర్కొన్నారు. దీక్షల సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, నవగ్రహపూజ, ఆంజనేయస్వామికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామపూజ, అనంతరం దీక్షాపరులకు మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న విశ్వనాథ్

లింగాపూర్: జైనూర్ మండలకేంద్రంలో ఆదివారం మయూర్ ఫొటోస్టూడియో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జైనూర్ మార్కెట్ చైర్మన్ విశ్వనాథ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలలో తాగునీటి కటకటను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. మెస్రం అంబాజి, మాధవ్‌రావు, లాల్‌శావ్, బాపురావ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడిపడ్వ



ఇంటి ముందు అమర్చిన గుడిపడ్వ

ఆసిఫాబాద్అర్బన్: ఏప్రిల్ 6వ తేదీన జరుగనున్న శ్రీరామనవమి నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలో భక్తులు తమ ఇంటి ముందు భక్తిశ్రద్ధలతో గుడిపడ్వ ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో శ్రీరామచంద్రులు 14 సంవత్సరాల అరణ్యవాసం ముగించుకొని అయోధ్యకు చేరుకున్న సందర్భంగా శుభసూచికంగా ఆయోధ్యలో ప్రతీఇంటి ఎదుట వెదురు కంకకుపై ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేసేవారు. అదే ఆనవాయితీ నేటికీ కొనసాగుతుంది. ఉగాది పర్వదినాన నెలకొల్పిన గుడిపడ్వకు తిరిగి శ్రీరామనవమి రోజు పూజలు చేసి, నైవేద్యం సమర్పించి విసర్జన చేస్తారు.

ఫ్యాషన్ పండ్లు అందజేత



ఫ్యాషన్ పండ్లను అందజేస్తున్న కేంద్రె బాలాజి

కెరమెరి: రంజాన్ నేపథ్యంలో ఆదివారం జిల్లా ఆదర్శ, సేంద్రియ వ్యవసాయ రైతు కేంద్రె బాలాజి ఝరి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్‌కు ఫ్యాషన్ పండ్లు అందించారు. రంజాన్ పవిత్ర మాసంలో ఇంటి ఆవరణలో చెట్టు నాటాలని, ఆ చెట్టు పండ్లు ఆరోగ్యానికి ఎంతో మంచివని చెట్టుకున్న గుణాలను వివరించారు. ఆయన వెంట సేంద్రియ రైతులు న్యానేశ్వర్, రాంచందర్ తదితరులు ఉన్నారు.

రంజాన్‌కు మసీదులు ముస్తాబు



విద్యుత్‌దీపాలతో ముస్తాబైన మసీదు

కెరమెరి: నేడు నిర్వహించే రంజాన్ సందర్భంగా మండలంలోని మసీదులు ముస్తాబయ్యాయి. నెల రోజులు భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఉపవాస దీక్షలను నేటితో ముగించనున్నారు. మండల కేంద్రంతో పాటు ఉదానగర్, సుల్తాన్‌గూడ, సుర్దాపూర్, ధనోరాలో గల మసీదులకు రంగులు వేశారు. పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. సుల్తాన్‌గూడలో ఉన్న ఈద్గా మైదానంలో నేడు ఉదయం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు.

ఘనంగా ఉగాది

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని ఆదివారం జిల్లాలో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చకులు, పండితులు ఆయా ఆలయాల్లో పంచాంగం పఠించారు. ఇళ్లల్లో షడ్రుచులతో పచ్చడి తయారు చేసుకున్నారు. రైతులు పొలం పనులకు శ్రీకారం చుట్టారు. భూమాతకు మొక్కి పొలంలో ఉన్న చెత్తాచెదారం తొలగించి అరకలు దున్నారు. చిన్నాపెద్ద అనే తేడా లేకుండా అందరూ పొలం బాటపట్టారు. - సాక్షి నెట్‌వర్క్



ఆసిఫాబాద్‌రూరల్: మోతుగూడలో అరకతో రైతులు



ఆసిఫాబాద్: ఆర్టీసీ డిపో ఆవరణలో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న డీఎం రాజశేఖర్



కెరమెరి: మహరాజ్‌గూడ పొలంలో చెట్టుకు పూజలు చేస్తున్న రైతులు



కౌటాల: గుడ్లబోరిలో వ్యవసాయ పనులు చేస్తున్న రైతు



కెరమెరి: రాశిఫలాలు వివరిస్తున్న పురోహితుడు



దహెగాం: రాళ్లగూడలో..



కెరమెరి: బాబేఝరిలో విత్తనాలతో పొలానికి వెళ్తున్న రైతులు



రెబ్బెన: ఇందిరానగర్‌లో జీఎం విజయభాస్కర్ రెడ్డి పూజలు



లింగాపూర్: వంకామద్ది గ్రామంలో కుటుంబంతో పూజలు



కెరమెరి: ఉగాది పచ్చడి తయారు చేస్తున్న ప్రముఖులు



వాంకిడి: పచ్చడి పంపిణీ చేస్తున్న నాయకులు



కౌటాలలో నరేంద్రబాబా పల్లకి ఊరేగింపు



ఆసిఫాబాద్అర్బన్: పచ్చడి పంపిణీ చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



దహెగాంలో పంచాంగం చదువుతున్న వేద పండితుడు



రెబ్బెన: పోచమ్మ ఆలయంలో జెండాపూజ నిర్వహిస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో కలశ ప్రతిష్టాపన

రెబ్బెన: మండలంలోని గోలేటి విలేజ్‌లో గల హనుమాన్ ఆలయంలో ఆదివారం కలశ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్, సేవాలాల్ భక్తులు కలశంతో పుర వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద కలశానికి వేదపండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రతిష్టించారు. కార్యక్రమంలో హనుమాన్, సేవాలాల్ మాలధారణ స్వాములతో పాటు గ్రామస్తులు దుప్పానాయక్, బలరాం నాయక్, అజ్మీర బాబురావు నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, భక్తులు రాజేశ్వర్, మల్లేశ్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



కలశంతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

వరి పొల్లు..!



పెంచికల్‌పేట్: యాసంగి సీజన్‌లో వరి సాగు చేసిన రైతులకు నష్టాలు తప్పేలా లేవు. సాగు చేసిన పంటలు పొట్ట దశలో ఉండగా మరి కొన్నిచోట్ల పాలు పోసుకునే దశలో పంటలు ఉన్నాయి. వరికి మొగి పురుగుతో పాటు వాతావరణంలో మార్పులతో తెగుళ్లు సోకడంతో వరి పొల్లుపోతోంది. వరికి సోకిన తెగుళ్లతో దిగుబడులు తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రస్తావిస్తా

- సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

బెజ్జూర్: ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రస్తావిస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండల కేంద్రంతో పాటు ఎలుకపెల్లి పాపన్నపేట గ్రామాల్లో ఆదివారం పర్యటించిన ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అన్ని కులాలు, వర్గాల సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఇటీవల అసెంబ్లీలో మన్నెవార్ కోలవార్ సమస్యలతో పాటు నియోజకవర్గంలోని సిర్పూర్ పేపర్ మిల్లు, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం పోడు రైతుల తదితర వాటిపై అసెంబ్లీలో ప్రస్తావించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక ఆలయ అభివృద్ధి కోసం అసెంబ్లీలో మాట్లాడినట్లు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎలుకపెల్లి గ్రామంలోని నూతన సీసీరోడ్డు ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన కుర్సంగి వసంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలు కాగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పాపన్నపేట గ్రామానికి చెందిన దందెర రామయ్య అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం మృతిచెందగా, ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ ఎంపీపీ కొండ్ర మనోహర్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు జాడి తిరుపతి, బాలకృష్ణ, సామల తిరుపతి, వసీఉల్లా ఖాన్, భాస్కర్, తిరుపతి, రాకేశ్, శ్యాంసుందర్, సంతోష్, నిలేష్, సంజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బెజ్జూర్: ఎమ్మెల్యే హరీశ్‌బాబును సన్మానిస్తున్న సంఘం నాయకులు

ఎమ్మెల్యేకు సన్మానం..

మన్నెవార్ కోలవార్ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే హరీశ్‌బాబును ఆ సంఘం నాయకులు ఆధ్వర్యంలో సన్మానించారు. రంగనాయక ఆలయ ప్రాంగణంలో మన్నెవార్ కోలవార్ సంఘం నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఎస్పీఎం కార్మికులు

కాగజ్‌నగర్‌రూరల్: అసెంబ్లీలో ఎస్పీఎం మిల్లు కార్మికుల సమస్యలపై ప్రస్తావించినందుకు ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే హరీశ్‌బాబును మిల్లు కార్మికులు శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆదిలాబాద్‌ను సిర్పూర్ పేపర్ మిల్లు ట్రేడ్‌యూనియన్ ఎన్నికల కోసం రిటర్నర్ ఆఫీసర్‌గా నియమిస్తూ లేబర్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. కార్మికులందరూ సంఘటితంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించాలన్నారు. నాయకులు గోలెం వెంకటేశం, కొంగ సత్యనారాయణ, మిల్లు కార్మికులు పాల్గొన్నారు.

బాలవికాస్ కేంద్రం ప్రారంభం

కాగజ్‌నగర్‌రూరల్: ఉగాది పురస్కరించుకుని భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని భట్‌పల్లి చౌరస్తాలో గల శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో బాల వికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ భగవాన్ సత్యసాయిబాబా 1967లో ఈ బాలవికాస్ సెంటర్లను ప్రారంభించారని, దాదాపు 180 దేశాల్లో బాలవికాస్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6 నుంచి 14 సంవత్సరాలు గల బాలబాలికలకు ప్రతీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు తరగతులు నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని ఎస్పీఎం న్యూకాలనీలో గల భగవాన్‌సాయిమందిర్‌లో, బాలాజీనగర్, గాంధీనగర్‌లలోని శ్రీసత్యసాయి సేవా సదన్‌లో ఈ కేంద్రాలు నిర్వహించనున్నట్లు తెలపారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు జనార్దన్, జిల్లా విద్యావిభాగం కోఆర్డినేటర్ భార్గవి, జిల్లామహిళా కోఆర్డినేటర్ రమాదేవి, పట్టణ కన్వీనర్ నాగేశ్వర్‌రావు, సభ్యులు శైలజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవంలో పాల్గొన్న సేవా సమితి సభ్యులు

పట్టపగలే వెలుగులు..!

లింగాపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యంతో వీధి దీపాలు పట్టపగలే వెలుగుతున్నాయి. హైమాస్ట్ లైట్లకు ఆన్, ఆఫ్ స్విచ్‌లు లేకపోవడంతో నిరంతరంగా వెలుగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్య తలెత్తుతోంది. విద్యుత్ వృథాను అరికట్టాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.
- లింగాపూర్



లింగాపూర్‌లో వెలుగుతున్న లైట్లు



జాముల్‌ధరలో వెలుగుతున్న లైట్లు



మాన్కుగూడ గ్రామంలో..